'పది' కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

పాల్వంచ, మార్చి 21: పట్టణంలోని కేటీపీఎస్ కాలనీలోగల అభ్యుదయ బాలికల ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ జితేష్ వి పాటిల్ శుక్రవారం సందర్శించారు. వసతులను పరిశీలించారు. విద్యాశాఖ అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ నాగరాజశేఖర్, తహసీల్దార్ వివేక్, అధికారులు సైదులు, సతీష్‌కుమార్ పాల్గొన్నారు.

వసతి గృహాన్ని సందర్శించిన కలెక్టర్

కొత్తగూడెం గణేష్ టెంపుల్, మార్చి 21: కొత్తగూడెంలోని ప్రభుత్వ నర్సింగ్ కాలేజీ వసతి గృహాన్ని కలెక్టర్ జితేష్ వి పాటిల్ శుక్రవారం సందర్శించారు. అక్కడి సదుపాయాలను, సమస్యలను వార్డెన్ నుంచి తెలుసుకున్నారు. అన్ని గదులను, మరుగుదొడ్లను, కిచెన్ షెడ్లను, తాగునీటి సదుపాయాన్ని పరిశీలించారు. ఇక్కడ మొత్తం 140 మంది విద్యార్థినులకు కలిపి ఒకటే పెద్ద హాల్ ఉండడాన్ని, అందులోకి ఎండ వేడి ఎక్కువగా రావడాన్ని గమనించారు. ఈ హాల్‌ను గదులుగా విభజించాలని, థర్మాకోల్‌తో సీలింగ్ వేయించాలని వార్డెన్‌ను ఆదేశించారు.

విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలి

భోజనాన్ని పరిశీలిస్తున్న జడ్జి భానుమతి

కొత్తగూడెం టౌన్, మార్చి 21: విద్యార్థులు బాగా చదివి, ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి కోరారు. కొత్తగూడెం వేపలగడ్డలోని మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ హాస్టల్‌లో శుక్రవారం న్యాయ అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. క్రమశిక్షణగా మెలగాలన్నారు. భోజనాన్ని పరిశీలించారు. ప్రిన్సిపాల్ బ్యూలారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సింగరేణి డైరెక్టర్‌గా సూర్యనారాయణ

కొత్తగూడెం సింగరేణి, మార్చి 21: సింగరేణి డైరెక్టర్(ఆపరేషన్స్)గా సూర్యనారాయణ శుక్రవారం విధుల్లో చేరారు. ముందుగా.. కలెక్టర్ జితేష్ వి పాటిల్‌ను, ఎస్పీ రోహిత్‌రాజును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చారు. ఆ తర్వాత విలేకరులతో మాట్లాడుతూ.. బొగ్గు ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడం ద్వారా తక్కువ రేటుకు నాణ్యమైన బొగ్గు సరఫరా చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. జీఎం (ఎస్టేట్స్) రామకృష్ణ, ఎస్‌వోటు జీఎం (సెక్యూరిటీ) వేణుమాధవ్ తదితరులు పాల్గొన్నారు.

లారీలకు బొగ్గు లోడింగ్ కల్పించాలి

సీఎండీకి వినతి పత్రం ఇస్తున్న ఎమ్మెల్యే

మణుగూరు టౌన్, మార్చి 21: సింగరేణి మణుగూరు ఏరియా నుంచి లారీలకు బొగ్గు లోడింగ్ కల్పించేందుకు అవకాశం కల్పించాలని సింగరేణి సీఎండీ బలరాంను లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు వినతిపత్రాన్ని అందజేశారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుతో కలిసి సీఎండీతో చర్చించారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ బాల సత్యానారాయణ, సెక్రటరీ మేరెడ్డి సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/S Shriram Finance Ltd. Kothagudem Branch Rep. by its Branch Manager it is stated that **Smt. Maganti Vijaya,** W/o Srinivas, 45 years, occ: House wife, H.No.2-2-67, Sai nagar, Old Palvoncha, Palvonhca town and Mandal, Bhadradri Kothagudem District, is creating mortgage against her property shown below as security for the proposed trade loan. If anybody having any objection, they can send the objections to me or to my client within **10 days** from the date of publication of this notice and further objections if any shall not bind my client.

SHEDULE OF THE PROPERTY

RCC Building bearing H.No. 2-2-82 (part) with a plinth area of 240 Sq.feet in the house site of an extent of 102 Sq.yards or 85.28 Sq.Meters situated with in Municipal limits at Old Palvoncha, Palvoncha town and Mandal, Bhadradri Kothagudem District, SRO limits of Kothagudem bounded by: **EAST :** Municipal Road, **WEST :** Municipal Road, **NORTH:** House of Charla Muthaiah 2-2-68, **SOUTH:** House of Kancharla Nagaiah 2-2-66

PALIVELA GANESH BABU
Advocate, Kothagudem, Bhadradri Kothagudem Dist.,Cell:9849246278
Kothagudem Dt :21.03.2025

PUBLIC NOTICE

Under the instructions of my client M/S Shriram Finance Ltd. Manuguru BranchRep. by its Branch Manager it is stated that **Smt. Kadamanchi Pujitha,** W/o. Mahesh, Age: 21 years, Occ: House wife, R/o. H.No.2-34/ 1, Mallelamadugu Village, Nellipaka Revenue Village, Aswapuram Mandal, Bhadradri Kothagudem District is reating mortgage against her property shown below as security for the proposed trade loan. If anybody having any objection, they can send the objections to me or to my client within 3 days from the date of publication of this notice and further objections if any shall not bind my client.

PROPERTY TO BE MORTGAGED

ACC roofed house bearing H.No.2-34/ 1 with a plinth area of 480 Sq.Feet & ACC roofed Toilet with a plinth area of 35 Sq.feet in the house site of an extent of 242 Sq. Yards, situated at Mallelamadugu Village, Nellipaka Revenue villlage, Aswapuram Mandal, Bhadradri Kothagudem District and SRO limits of Burgampad bounded by. **East :** Gramapanchayath Road, **West :** Gramapanchayath Road, **North :** Property of Punem Janketri, **South:** House of Mekapothula Srinu

PALIVELA GANESH BABU
Advocate, Kothagudem, Bhadradri Kothagudem Dist.,Cell:9849246278
Kothagudem Dt :19.03.2025

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-330663-All

PLOT FOR SALE

★విజయవాడ హైవే చౌటుప్పల్ దగ్గర RRRకు ఆనుకుని ఉన్న HMDA వెంచర్‌లో 167 గ|| 22 లక్షలు మాత్రమే. ఫ్రీ రిజిస్ట్రేషన్. 9154102338.
NT-331068

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

నవమి వేడుకల్లో ఇబ్బందులు రానీయొద్దు

ఆర్డీవో దామోదరరావు

మాట్లాడుతున్న ఆర్డీవో దామోదరరావు

భద్రాచలం, మార్చి 21: భద్రాచలం పుణ్యక్షేత్రానికి శ్రీరామనవమి, మహా పట్టాభిషేకం ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తనీయొద్దని భద్రాచలం ఆర్డీవో దామోదరరావు అన్నారు. శుక్రవారం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో అన్నిశాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ.. ఏప్రిల్ 6, 7 తేదీల్లో జరిగే శ్రీరామనవమి, పట్టాభిషేకం కార్యక్రమానికి చేపట్టాల్సిన కార్యాచరణపై ఆయా శాఖల అధికారులకు అప్పగించిన పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. పనులను పకడ్బందీగా నిర్వహించి విధుల్లో అలసత్వం లేకుండా చూడాలన్నారు. మిథిలాస్టేడియంలో కల్యాణ మండపాన్ని 24 సెక్టార్లుగా విభజించామని, ప్రతి సెక్టార్‌లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వేడుకలు వీక్షించేలా జిల్లా అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. పారిశుధ్య పర్యవేక్షణకు 25 జోన్లుగా విభజించి అధికారులను కేటాయించడం జరిగిందన్నారు. వేసవిని దృష్టిలో పెట్టుకుని భక్తులకు మజ్జిగ ప్యాకెట్లు, మంచినీటి సరఫరా చేసే విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, 200 మంచినీటి కుళాయిలను ఏర్పాటు చేయాలని, పర్యవేక్షణకు 30 మంది, మంచినీటి పరీక్షల నిర్వహణకు 12 మంది సిబ్బందిని నియమించి ప్రతి సెక్టార్‌లో మంచినీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశామన్నారు. పార్కింగ్, అగ్నిప్రమాదాల నివారణకు ఆయా శాఖల ద్వారా బృందాలను సిద్ధం చేసి అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేశామన్నారు. భక్తులకు సమగ్ర సమాచారం అందించేందుకు 25 సమాచార కేంద్రాలు ఏర్పాటు చేయాలని, కల్యాణం, పట్టాభిషేకం మహోత్సవాలు పూర్తయ్యేంతవరకు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు శాఖ, వివిధ శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపి వేడుకల విజయవంతానికి కృషిచేయాలని సూచించారు. ఈ సమీక్షలో ఆలయ ఈవో రమాదేవి, ఏఎస్పీ విక్రాంత్‌కుమార్ సింగ్, తహసీల్దార్ శ్రీనివాస్, ఇరిగేషన్ ఈఈ రాంప్రసాద్, ఆయా మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అడవుల సంరక్షణ.. సామాజిక బాధ్యత

అశ్వారావుపేటలో ర్యాలీ

లక్ష్మీదేవిపల్లి : కొత్తగూడెంలో 5కే రన్

పాల్వంచరూరల్ : డిగ్రీ కళాశాలలో మొక్కలు నాటుతున్న ఎఫ్‌డీవో

చర్ల అటవీశాఖ సిబ్బంది ర్యాలీ

పినపాక : ర్యాలీ నిర్వహిస్తున్న అటవీశాఖ సిబ్బంది

అడవుల సంరక్షణ.. మనందరి సామాజిక బాధ్యతని అటవీ అధికారులు అన్నారు. ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా అటవీ శాఖ అధికారులు, సిబ్బంది కలిసి శుక్రవారం వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. అశ్వారావుపేటలో బైక్ ర్యాలీ, కొత్తగూడెం ప్రకాశం స్టేడియం నుంచి సెంట్రల్ పార్క్ వరకు 5కే రన్ నిర్వహించారు. పాల్వంచ మండలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొక్కలు నాటారు. జిల్లా అటవీ అధికారి కిష్టాగౌడ్, అధికారులు కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, ప్రసాదరావు, ఎల్లయ్య, ముక్తార్ హుస్సేన్, శ్రీనివాస్, మురళి పాల్గొన్నారు.

– 'నమస్తే' నెట్‌వర్క్, మార్చి 21

చలివేంద్రాలు ప్రజల దాహార్తిని తీరుస్తాయి

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీడీవో జమలారెడ్డి

బూర్గంపహాడ్, మార్చి 21: వేసవిలో చలివేంద్రాలు ప్రజల దాహార్తిని తీరుస్తాయని ఎంపీడీవో జమలారెడ్డి అన్నారు. మండల పరిధిలోని మోరంపల్లిబంజర్ బస్టాండ్ ప్రాంతంలో పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. ఎండలు మండిపోతున్న తరుణంలో ఇలాంటి చలివేంద్రాలు చాలా అవసరమన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భవానీ, సారెడ్డి దామోదర రెడ్డి, అలవాల సీతారామిరెడ్డి, చేతుల పెద్దరత్నం, సోము ఆదిరెడ్డి, కైపు నాగిరెడ్డి, బిజ్జం వెంకట్రామిరెడ్డి, ధనసరి శ్రీను, సత్యం, శెనగ మల్లేశ్వరరావు, ఏడుకొండలు, రాజేష్, కొండయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసన

ములకలపల్లి, మార్చి 21: తమ సమస్యలపై ప్రభుత్వంగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదంటూ తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు శుక్రవారం స్థానిక మంగపేట ప్రభుత్వ ఆస్పత్రి ముందు ప్లకార్డులతో నిరసన తెలిపారు. మండల వైద్యాధికారి డాక్టర్ కల్యాణికి వినతిపత్రం ఇచ్చారు. జిల్లా కార్యదర్శి దుబ్బా ధనలక్ష్మి, నాయకులు కొర్రి పద్మ, కోడిమే ఇందిర, తాటి దుర్గ, కుంజా కుమారి, కమల తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో సిబ్బందికి వైద్యపరీక్షలు

దుమ్ముగూడెం, మార్చి 21: తహసీల్దార్ కార్యాలయంలో ఉద్యోగులు, సిబ్బందికి శుక్రవారం సాధారణ వైద్యపరీక్షలు నిర్వహించారు. ములకపాడు పీహెచ్‌సీ సిబ్బంది ఆదిత్య ఉద్యోగులు, సిబ్బందికి అన్నిరకాల వైద్యపరీక్షలు నిర్వహించారు. సిబ్బందికి కోసం వైద్యపరీక్షలు చేయించడం పట్ల ఉద్యోగులు తహసీల్దార్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

ఆటలతో ఆరోగ్యం

క్రీడలు ఆడుతున్న విద్యార్థినులు

ఇల్లెందు రూరల్, మార్చి 21: వివిధ రకాల ఆటలు ఆడడం ద్వారా శారీరక–మానసిక ఆరోగ్యం బాగుంటుందని ఇల్లెందు ఎస్సై సందీప్‌కుమార్ అన్నారు. ఇల్లెందులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గేమ్స్ అండ్ స్పోర్ట్స్ విభాగం, ఎన్ఎస్ఎస్, నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం బ్లాక్ లెవల్ క్రీడాపోటీలను లాంఛనంగా ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. ఆటలతో ఆత్మ విశ్వాసం కూడా పెరుగుతుందన్నారు. విజేతలకు మెడల్స్, మెమెంటోస్, సర్టిఫికెట్స్ ప్రదానం చేశారు. ప్రిన్సిపాల్ వై.చిన్నప్పయ్య, అధ్యాపకులు పాల్గొన్నారు.

భద్రాద్రి రామయ్యకు సర్వాంగ స్వర్ణకవచాలంకరణ

భద్రాచలం, మార్చి 21: భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానంలో శుక్రవారం అంతరాలయంలోని మూలవరులకు బెంగుళూరుకు చెందిన భక్తులు రూ.5 కోట్లతో తయారు చేయించి సమర్పించిన సర్వాంగ స్వర్ణ కవచనాలను స్వామివారికి ధరింపజేశారు. అర్చకులు తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతసేవ, ఆరాధన, ఆరగింపు, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు జరిపారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చి నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలు అందజేశారు.

మునగ సాగుతో అధిక ఆదాయం : అదనపు కలెక్టర్

అవగాహన కల్పిస్తున్న అదనపు కలెక్టర్

దమ్మపేట, మార్చి 21: మునగ సాగుతో చక్కటి ఆదాయం వస్తుందని అదనపు కలెక్టర్ విద్యాచందన అన్నారు. ఈ సాగుపై దమ్మపేట, అశ్వారావుపేట రైతులకు శుక్రవారం దమ్మపేట రైతు వేదికలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. ఒక ఎకరంలో మునగ సాగు ద్వారా రూ.లక్ష ఆదాయం వస్తుందని చెప్పారు. ఈ సాగుకు ప్రభుత్వ ప్రోత్సాహకాలు ఇస్తున్నదని అన్నారు. మునగ కాయలకు, ఆకుకు ఎక్కువ ధర ఉందని చెప్పారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఫారం పాండ్ నిర్మించుకుని, చేపల పెంపకం చేపట్టవచ్చని చెప్పారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబూరావు, డివిజన్ అధికారి రవికుమార్, ఎంపీడీవోలు రవీంద్రారెడ్డి, ప్రవీణ్‌కుమార్, ఎంపీవో రామారావు, ఏపీవో సుధాకర్‌రావు, పంచాయతీ కార్యదర్శి సంజీవ్‌రెడ్డి పాల్గొన్నారు.

పన్ను చెల్లించకపోతే జప్తు చేస్తాం..

పన్ను వసూలు చేస్తున్న మున్సిపల్ కమిషనర్

ఇల్లెందు, మార్చి 21: ఈ నెల 31వ తేదీ నాటికి కూడా ఆస్తి పన్ను చెల్లించని బకాయిదారుల పేర్లను బహిరంగ ప్రదేశాల్లో ప్రదర్శిస్తామని, చట్ట ప్రకారం జప్తు చేస్తామని ఇల్లెందు మున్సిపల్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ హెచ్చరించారు. ఆయన శుక్రవారం వివిధ వార్డుల్లో ఆస్తి పన్ను వసూలు కార్యక్రమంలో పాల్గొన్నారు. కొందరి నుంచి పన్ను బకాయిలు వసూలు చేశారు. బకాయిదారులతో ఆయన మాట్లాడుతూ.. ఆస్తి పన్ను బకాయిలను చెల్లిస్తేనే పట్టణ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఈ నెల 31 వరకు సెలవు రోజుల్లో కూడా మున్సిపల్ కార్యాలయంలో పన్నులు చెల్లించవచ్చని చెప్పారు. శిథిలావస్థలో/నిరుపయోగంగా ఉన్న ఇండ్లకు పన్ను వచ్చినట్లయితే.. ఈ నెల చివరి లోపు అవన్నీ చెల్లిస్తే, వచ్చే సంవత్సరం నుంచి రాకుండా చూస్తామని అన్నారు. 2024–25 ఆర్థిక సంవత్సరానికిగాను గురువారం వరకు 74 శాతం వసూలు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అంకుశావలి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి టెక్ ఫెస్ట్‌లో 'రుద్రంపూర్' ప్రతిభ

రామవరం, మార్చి 21: సికింద్రాబాద్ ఈస్ట్ మారేడుపల్లి ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కాలేజీలో ఈ నెల 18న జరిగిన రాష్ట్రస్థాయి సృజన టెక్ ఫెస్ట్‌లో రుద్రంపూర్ పాలిటెక్నిక్ విద్యార్థులు ప్రతిభ చాటారు. సివిల్ ఇంజినీరింగ్ విద్యార్థులు టి.రిషిత, వెంకట శ్రీనాథ్, రాఘవేంద్ర, డేవిడ్ సన్నీ, భవిత, కుమార్ ప్రదర్శించిన నమూనాకు ద్వితీయ బహుమతి వచ్చింది. వీరికి సివిల్ ఇంజినీరింగ్ లెక్చరర్ హరికృష్ణ నేతృత్వం వహించారు. వీరిని ప్రిన్సిపాల్ శ్రీనివాస్, సివిల్ ఇంజినీరింగ్ హెచ్‌వోడీ సురేంద్ర కుమార్ శుక్రవారం అభినందించారు.

సైబర్ నేరగాళ్లున్నారు.. జాగ్రత్తగా ఉండండి

టేకులపల్లి, మార్చి 21: సైబర్ నేరగాళ్లతో అందరూ అత్యంత జాగ్రత్తగా ఉండాలని ఎస్‌బీఐ రీజనల్ మేనేజర్ సత్యనారాయణ హెచ్చరించారు. సైబర్ నేరాలపై ఆయన శుక్రవారం టేకులపల్లిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్, ఇతరత్రా మార్గాల్లో బ్యాంక్ ఖాతాదారులను దోచుకునేందుకు సైబర్ నేరగాళ్లు ప్రయత్నిస్తున్నారని చెప్పారు. సైబర్ నేరగాళ్ల దోపిడీని వివరిస్తూ కళాకారులు ప్రదర్శన ఇచ్చారు.

సింగరేణియుల మెడికల్ కార్డు గడువు పెంపు

మణుగూరు టౌన్, మార్చి 21: సింగరేణిలో పనిచేస్తూ వివిధ కారణాలతో ఉద్యోగ విరమణ చేసిన కార్మికులకు మెడికల్ కార్డు పొందేందుకు గడువు పెంచినట్లు ఏరియా జీఎం దుర్గం రాంచందర్ శుక్రవారం తెలిపారు. సింగరేణి యాజమాన్యం మరోమారు సర్క్యులర్‌ను జారీ చేసి చివరి అవకాశం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. మెడికల్ కార్డు పొందేందుకు యాజమాన్యం మరో అవకాశం కల్పించిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఇంటివద్దకే రాములోరి తలంబ్రాలు : డీఎం శ్యాంసుందర్

మణుగూరు టౌన్, మార్చి 21: భద్రాచలంలో ఏప్రిల్ 6వ తేదీన జరిగే శ్రీరాములవారి కల్యాణ మహోత్సవానికి సంబంధించి అక్కడకు వెళ్లలేని భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ కార్గో ద్వారా సీతారాముల కల్యాణ తలంబ్రాలను ఇంటి వద్దకే పంపించే ఏర్పాటు చేసినట్లు మణుగూరు డిపో మేనేజర్ శ్యాంసుందర్ తెలిపారు. శుక్రవారం ఇందుకు సబంధించిన వాల్‌పోస్టర్లను ఆయన సిబ్బందితో కలిసి ఆవిష్కరించారు. ఒక్కో ప్యాకెట్‌కు రూ.151 ఆన్‌లైన్ లేదా మణుగూరు(9951449252), అశ్వాపురం (7680077853), మొండికుంట(9951781268), కరకగూడెం(7702720721), బయ్యారం క్రాస్‌రోడ్ (9392525515) ఏజెంట్ కౌంటర్ల, మణుగూరు డిపో (9154298582)వద్ద బుక్ చేసుకోవచ్చని తెలిపారు.

బొగ్గు ఉత్పత్తిలో ఇల్లెందు ముందంజ

ఇల్లెందు రూరల్, మార్చి 21: బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడంలో ఇల్లెందు ఏరియా ముందున్నదని జనరల్ మేనేజర్ కృష్ణయ్య చెప్పారు. 2024–25 ఆర్థిక సంవత్సరంలో బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత వివరాలను శుక్రవారం తన కార్యాలయంలో విలేకరులకు వివరించారు. ఇల్లెందు ఏరియాకు కేటాయించిన 41.30 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని అన్ని ఏరియాలకన్నా 11 రోజుల ముందుగానే అధిగమించినట్లు చెప్పారు. ఈ లక్ష్య సాధనకు ఉద్యోగులు, అధికారులు అంకితభావంతో కృషి చేశారని అభినందించారు. రాబోయే రోజుల్లో మరిన్ని రికార్డులను ఇల్లెందు ఏరియా తిరగరాస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

రేపు జిల్లా స్థాయి ఎంసెట్ మోడల్ పరీక్ష

బూర్గంపహాడ్, మార్చి 21: ఎంసెట్ ప్రవేశ పరీక్ష రాసే విద్యార్థులకు పరీక్షపై అవగాహన కల్పించడం కోసం మోడల్ ఎంసెట్ పరీక్షను జిల్లా స్థాయిలో ఆదివారం ఉదయం 9 గంటలకు కళాశాలలో నిర్వహిస్తున్నట్లు బ్రిలియంట్ విద్యాసంస్థల అధినేత బీఎన్ఆర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మోడల్ పరీక్ష రాయాలని కోరారు. పూర్తి వివరాలకు 9866283566, 9705137128ను సంప్రదించాలన్నారు.

నేడు ఈజీఎస్ ప్రజావేదిక

బూర్గంపహాడ్, మార్చి 21: ఉపాధి హామీ పథకం 17వ సామాజిక తనిఖీ(ప్రజావేదిక) శనివారం మండల కేంద్రమైన బూర్గంపహాడ్ మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతుందని ఈజీఎస్ ఏపీవో విజయలక్ష్మి శుక్రవారం తెలిపారు. మండలంలోని 18 పంచాయతీల్లో 01.04.2023 నుంచి 31.03.2024 వరకు ఉపాధి హామీ పథకంలో జరిగిన పనులన్నింటిపై 13 నుంచి 21వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని, 22న అన్ని పంచాయతీల్లో ఉపాధి పనులపై వచ్చిన ఫిర్యాదులు, సమస్యలపై అంశాలను పంచాయతీల వారీగా చర్చించేందుకు బహిరంగ ప్రజావేదిక ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఆశావర్కర్లకు రూ.26వేలు ఇవ్వాలి

బూర్గంపహాడ్, మార్చి 21: ఆశావర్కర్లకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని ఆశావర్కర్లు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని మోరంపల్లిబంజర్ పీహెచ్‌సీ వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశాలందరూ ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆసుపత్రిలో మెడికల్ ఆఫీసర్‌కు వినతిపత్రం అందజేశారు.

బాల కవి సమ్మేళనం

అశ్వారావుపేట/అశ్వారావుపేట టౌన్, మార్చి 21: ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం బాల కవి సమ్మేళనాన్ని భానుదయ సాహిత్య, సాంస్కృతిక సంస్థ నిర్వహించింది. ఈ సంస్థ మండల అధ్యక్షుడు సిద్దాంతపు ప్రభాకరాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

అశ్వారావుపేట, మార్చి 21: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ నాయకులు శుక్రవారం ఎంఈవోకు ఆయన కార్యాలయంలో వినతిపత్రం ఇచ్చారు.

టేకులపల్లి, మార్చి 21: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎంఈవో కార్యాలయంలో సీఐటీయూ నాయకులు శుక్రవారం వినతిపత్రం ఇచ్చారు. నాగలక్ష్మి, రాణి, పద్మ, వీరన్న పాల్గొన్నారు.

రజబలీ నగర్‌లో వైద్య శిబిరం

అన్నపురెడ్డిపల్లి, మార్చి 21: మండలంలోని శాంతినగర్ గ్రామ శివారు అటవీ ప్రాంతంలోగల ఆదివాసీ గ్రామమైన రజబలీ నగర్‌లో శుక్రవారం వైద్య శిబిరాన్ని ఎర్రగుంట ప్రభుత్వ వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక నిర్వహించారు. జ్వర పీడితులకు, గర్భిణులకు వైద్య పరీక్షలు చేశారు.

సదుపాయాలు కల్పించాలి

ఇల్లెందు, మార్చి 21: స్థానిక కబేళా ప్రాంగణంలో సదుపాయాలు కల్పించాలని కోరుతూ ఇల్లెందు పట్టణ మాంసం విక్రయదారుల సంఘం నాయకులు శుక్రవారం మున్సిపల్ మేనేజర్ అంకుషావలికి వినతిపత్రం ఇచ్చారు.

చికిత్స పొందుతూ విద్యార్థి మృతి

దుమ్ముగూడెం, మార్చి 24: చికిత్స పొందుతూ ఆశ్రమ పాఠశాల విద్యార్థి మృతిచెందిన ఘటన చోటుచేసుకుంది. దీనికి సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని పెద్దబండిరేవు గ్రామానికి చెందిన సోయం సుకుమార్ కుమారుడు మురళి (6వ తరగతి) మండల పరిధిలోని నారాయణరావుపేట ఆశ్రమ పాఠశాలలో చదువుతున్నాడు. విద్యార్థికి అనారోగ్యంగా ఉండడంతో మూడు రోజుల క్రితం చికిత్స నిమిత్తం భద్రాచలం ఏరియా వైద్యశాలలో చేర్పించగా చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో శుక్రవారం మృతిచెందాడు. తమ కుమారుడు ఆశ్రమ పాఠశాల నిర్లక్ష్యం వల్లే మృతిచెందాడని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

తునికాకు సేకరించాలని ధర్నా

దమ్మపేట, మార్చి 21: తునికాకు సేకరణకు వెంటనే చర్యలు చేపట్టాలన్న డిమాండుతో సీపీఐ–ఎంఎల్ (మాస్ లైన్) ఆధ్వర్యంలో కార్మికులు శుక్రవారం తహసీల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.

కార్మికుల అరెస్టులు సరికాదు

భద్రాచలం, మార్చి 21: అసంఘటిత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్లకుండా సీఐటీయూ నాయకులను భద్రాచలం పోలీసులు శుక్రవారం ఉదయం అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

అన్నపురెడ్డిపల్లి, మార్చి 21: విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి చెందాడు. ఎస్సై చంద్రశేఖర్ తెలిపిన వివరాలు.. అన్నపురెడ్డిపల్లికి చెందిన సంగసాని నారాయణ(45), శుక్రవారం తన ఇంటి పక్కనున్న కొబ్బరి చెట్టు ఎక్కి కాయలు కోసేందుకు ప్రయత్నిస్తుండగా కొబ్బరి మట్ట అడ్డం వచ్చింది. దానిని నరికాడు. అది విద్యుత్ తీగలపై పడింది. దాని ద్వారా విద్యుత్ ప్రసరించడంతో నారాయణ స్పృహ కోల్పోయాడు. ఆయనను 108 సిబ్బంది ఎర్రగుంట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వైద్యులు పరీక్షించి, అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. నారాయణ భార్య లక్ష్మి ఫిర్యాదుతో కేసు నమోదైంది. ఎస్సై చంద్రశేఖర్ దర్యాప్తు చేస్తున్నారు.

కొవ్వొత్తులతో ర్యాలీ

ఇల్లెందు రూరల్, మార్చి 21: స్వాతంత్ర్య సమరయోధులు భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, రాజగురుకు నివాళిగా సీపీఎం నాయకులు శుక్రవారం రాత్రి మండలంలోని వినోబానగర్‌లో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు.

ఇల్లెందు, మార్చి 21: వలస పాలకులైన ఆంగ్లేయులకు వ్యతిరేకంగా భగత్‌సింగ్, రాజుగురు, సుఖదేవ్ నిర్వహించిన పోరాటం స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు కాంపాటి పృథ్వి, పీవైఎల్ రాష్ట్ర కార్యదర్శి వాంకుడోత్ అజయ్ అన్నారు. ఆ ముగ్గురు యోధుల వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఇల్లెందులో సదస్సు నిర్వహించారు.

రేపు 'ప్రకృతి మహాసభలు'

కొత్తగూడెం టౌన్, మార్చి 21: స్థానిక ప్రకృతి ఆశ్రమం ఆధ్వర్యంలో ఈ నెల 23న కొత్తగూడెం క్లబ్‌లో 'ప్రకృతి ఆరోగ్య మహాసభలు' నిర్వహించనున్నట్లు నిర్వాహకుల్లో ఒకరైన మోటర్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్(ఎంవీఐ) సంగం వెంకటపుల్లయ్య చెప్పారు. ఆయన శుక్రవారం బస్టాండ్ సెంటర్‌లోని ప్రకృతి ఆశ్రమంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ మహాసభలకు కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్‌రాజు, సింగరేణి జీఎం (పర్సనల్) కవితానాయుడు, డీఎంహెచ్‌వో డాక్టర్ భాస్కర్ నాయక్, డీఎస్పీ అబ్దుల్ రెహమాన్, మున్సిపల్ కమిషనర్ పాల్గొంటారని చెప్పారు. .

కోటి దాటిన వాహనాల పార్కింగ్ వేలం

భద్రాచలం, మార్చి 21: భద్రాచలం గ్రామ పంచాయతీకి సంబంధించి వాహన పార్కింగ్ ఫీజు, గోదావరి రేవు పాట, కొత్త మార్కెట్‌లోని మంగళవారం సంత ఆశీలు, చర్చి రోడ్ షాప్ 1, 2, పిల్లల పార్కు షాపునెంబర్ 2కి సంబంధించి 2025–26 ఆర్థిక సంవత్సరానికి శుక్రవారం పంచాయతీ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించారు.గత ఏడాది రూ.98లక్షలకు వెళ్లిన ఆశీలు ఈ ఏడాది రూ.1.20 కోట్లకు భద్రాచలానికి చెందిన భూక్యా రంగా దక్కించుకున్నారు.

25న హమాలీ యూనియన్ల విలీన సభ

ఇల్లెందు రూరల్, మార్చి 21: ఈ 25న రెండు హమాలీ యూనియన్ల విలీన సభను జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం మండలంలోని ముకుందాపురం ఏరియాలో హమాలీ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి ప్రచారం నిర్వహించారు.

విద్యార్థులకు పరీక్షా సామగ్రి అందజేత

ఇల్లెందు రూరల్, మార్చి 21: మండలంలోని బాలాజీనగర్ పంచాయతీలో 7,8,9,10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, కంబాక్స్‌లు, కాలిక్యులేటర్లను బీఆర్ఎస్ నాయకుడు దాస్యం ప్రమోద్ కుమార్ శుక్రవారం అందజేశారు.

నిత్యావసర సరుకులు అందజేత

చుంచుపల్లి, మార్చి 21: మండలంలోని రామాంజనేయ కాలనీకి చెందిన నిరుపేద చర్మకార వృత్తిదారుడు బమ్మెర్ల పెంటయ్యకు నెల రోజులకు సరిపడినన్ని నిత్యావసర సరుకులను తెలంగాణ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సభ్యుడు సీతారామశాస్త్రి శుక్రవారం అందజేశారు.